# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 301 పేజీలు - 6 శనివారం 21 సెప్టెంబర్ 2024




## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## సింగరేణి కార్మికులకు
# బోనస్



- దసరాకు ముందే కార్మికుల కుటుంబాల్లో పండగ
- కార్మిక కుటుంబాలకు అందనున్న రూ.796 కోట్లు
- ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు
- తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ.5 వేలు అందజేత: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 20:** సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. సింగరేణి కార్మిక కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా దసరాకు ముందే బోనస్ ప్రకటించారు. గతేడాది సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా బోనస్‌ను ప్రకటించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు అగ్రభాగాన నిలిచారని, ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంతో గని కార్మికుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి కొనియాడారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్ అంటేనే
# అబద్ధం, మోసం




- తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది
- కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు
- టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది
- మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు

**తొలిఅక్షరం/ముంబయి,సెప్టెంబర్20:** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు.తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి

వివరాలు 2లో

## కౌలు రైతులను
# నిండా ముంచారు

- వారికి ఇచ్చిన హామీలపై మాట తప్పారు
- బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు



**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 20:** రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు.

వివరాలు 2లో

# కాళేశ్వరంపై జస్టిస్ పీసీఘోష్ విచారణ

**ప్రభుత్వం నుంచి వివరాలు కోరిన కమిషన్**



**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 20:** కాళేశ్వరంపై న్యాయ విచారణను జస్టిస్ పీసీఘోష్ కమిషన్ వేగవంతం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాలతో సహా క్యాబినెట్ రూల్‌బుక్ అందజేయాలని ప్రభుత్వాన్ని కమిషన్ కోరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేసిన ఇంజినీర్ల వివరాలను నీటిపారుదలశాఖ కోరింది. 2015 నుంచి

వివరాలు 2లో

## నీట్ కౌన్సెలింగ్‌లో
# స్థానికత వ్యవహారం

**తెలంగాణ విద్యార్థులకు సుప్రీంలో ఊరట**




## హైడ్రాకు
# ఫుల్ పవర్స్!

**కేబినెట్‌లో కీలక నిర్ణయం**



**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 20:** తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. కాగా, ఈ కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడారు.ముఖ్యంగా హైడ్రాకు మిగిలిన శాఖలకు ఉండే పూర్తి స్వేచ్ఛ ఉంటుందని, ఈ మేరకు నిబంధనలను సడలించామని మంత్రి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఖరారుకు ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక కోఠి మహిళా, తెలుగు విశ్వవి ద్యాలయం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ యూనివర్సిటీలకు పేర్ల మార్పునకు తెలంగాణ కేబినెట్ తాజాగా ఆమోదం తెలిపిందని వివరించారు. **మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలివే..** హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం.51 గ్రామ పంచాయతీలు హైడ్రా పరిధిలోకి వస్తాయని పేర్కొన్న కేబినెట్.ఆర్ఆర్ఆర్‌ను ఖరారు చేసేందుకు 12 మందితో కమిటీని ఏర్పాటు.ఆర్ఆర్ఆర్ కమిటీ కన్వీనర్‌గా ఆర్ అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రటరీ. కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం.తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం.హ్యాండ్లూమ్ టెక్నాలజీ, ఇనిస్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం.సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం.మనోహరాబాద్ మండలంలో లాజిస్టిక్ హబ్ కు కేబినెట్ ఆమోదం.ఎస్ఎల్బీసీ టన్నెల్ రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం.టన్నెల్ పనులకు రూ.4637 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం.

## జిల్లాల వారీగా కాంగ్రెస్ సమావేశాలు



**తొలిఅక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:** తెలంగాణలో శనివారం నుంచి జిల్లాల వారిగా గాంధీ భవన్ లో ముఖ్య నాయకులతో సమావేశం కానున్నారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఇన్ ఛార్జి దీప్ దాస్ మున్షీ. జిల్లాల వారీగా సమావేశంలో డీసీసీ అధ్యక్షులు,మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పాల్గొంటారు. ఇటీవల రాజకీయ పరిమాణాలు రైతు భరోసా, రుణమాఫీ,నామినేటెడ్ పోస్టుల భర్తీ, అమలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించ నున్నట్లు తెలుస్తుంది. శనివారంఉదయం 11 గంటల కు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వరంగల్ జిల్లా, మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4 గంటల వరకు కరీంనగర్ జిల్లా, 4 గంటల నుంచి 6 గంటల వరకు నిజామాబాద్ జిల్లా సమావే శాలు జరగనున్నాయి.

## ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు

**తొలిఅక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116, విద్యుత్ శాఖ సింగరేణి కు సంబంధించి 51, ఎస్సీ సంక్షేమంకు సంబంధించి 46, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 45, హోం శాఖ కు సంబంధించి 28 ఇతర శాఖలకు సంబంధించి 115 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై సీజే ధర్మాసనం విచారణ

**తొలిఅక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:**దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై శుక్రవారం సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 160 ఎకరాలుగా పేర్కొనడంపై ప్రియతమ్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గత రికార్డుల ప్రకారం ఎఫ్‌టీఎల్ పరిధి 65 ఎకరాలుగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణను సోమవారానికి వాయిదా వేసిన సీజే ధర్మాసనం.. దీనిపై వివరణ ఇవ్వాలని రెవన్యూ, నీటిపారుదలశాఖ, హెచ్ఎండీఏకు నం నోటీసులు జారీ చేసింది.

## సిఎం సహాయనిధికి పలువురు విరాళాలు అందచేత

**తొలిఅక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:**వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నంనకు చెందిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ వెంకట్ రావు 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి ఇరవై ఐదు లక్షల చెక్కును భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసారు. అలాగే వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిఆర్టి జ్యువెలర్స్ అధినేత జితేందర్ అందజేసారు.

## 80 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారం

**తొలిఅక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్20:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఓ వృద్ధురాలిపై అత్యాచారం జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగుచూసింది. మేడ్చల్ మండలం బండ మాదారం గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు ఆ వృద్ధురాలిని వైద్య పరీక్షల నిమిత్తం 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఇద్దరు యువకులు పరారీలో ఉండగా.. స్థానికులు ఓ వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అదే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేడ్చల్ పోలీసులు తెలిపారు.

## లోయలోకి జారిపడ్డ బస్సు

### - ముగ్గురు జవాన్ల మృతి

**తొలిఅక్షరం/శ్రీనగర్,సెప్టెంబర్ 20:** జమ్మూకశ్మీర్ లోని బుద్గాం జిల్లాలో శుక్రవారం నాడు ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పుల్వామా నుంచి బుద్గాం వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ కింద నున్న లోయలోకి జారిపడటంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు సరిహద్దు భద్రతా దళ జవాన్లు మృతి చెందారు. మరో 26 మంది గాయపడ్డారు. రెండో విడత అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా బస్సులో వీరం తా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలిసింది.

## సింగరేణి కార్మికులకు బోనస్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం సింగరేణి లాభాలు, విస్తరణ.. బోనస్‌కు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విలేకరులకు వివరించారు. ఖ్యాతినికే తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు ఇతర సంస్థలకు బొగ్గు సరఫరా చేయడంతో పాటు ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. సింగరేణి కార్మికుల శ్రమతో 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించగా మిగిలినవి రూ.2,412 కోట్లు. ఇందులో మూడో వంతు రూ.796 కోట్లను కార్మికులకు బోనస్‌గా ప్రకటిస్తున్నాం. సింగరేణిలో మొత్తం 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు. ఒకొక్కరికి బోనస్ కింద రూ.1.90 లక్షలు అందించనున్నాం. గతేడాది సింగరేణి కార్మిలకు అందిన బోనస్ రూ.1.70 లక్షలు మాత్రమే. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఒకొక్కరికి అదనంగా అందుతున్న మొత్తం రూ.20 వేలు. **కాంట్రాక్ట్ కార్మికులకూ...** సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించింది. సంస్థలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. వారందరికీ తొలిసారిగా రూ.5 వేల బోనస్‌ను అందజేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దసరా పండగకు ముందే ఈ మొత్తాన్ని వారికి అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. **విస్తరణే లక్ష్యంగా....** సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాలను భవిష్యత్ అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాని ప్రకారం.. లిలి సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1ఐ800 మెగావాట్ల సామర్థ్యం కల మరో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1ఐ800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ పరిధిలోని వీకే ఓపెన్ కాస్ట్, గోలేటీ, నైనీ ఓసీలను ప్రారంభిస్తామని, సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లల కోసం నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణతో పాటు హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. విలేకరుల సమావేశంలో మంత్రులు ఉత్తమ్, దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్‌సాగర్‌రావు, సింగరేణి ఎండీ బలరాం, కార్మిక సంఘా ల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

(మొదటి పేజీ తరువాయి)

గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కౌలు రైతులను నిండా ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. -ూజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్‌ను కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడ మెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ? నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలి పెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

## కాళేశ్వరంపై ప్రభుత్వం కట్టుకథలు

### - నిండుకుండలా మల్లన్న సాగర్: హరీష్ రావు



**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్20:** కాళేశ్వరం డిజైనింగ్ సరిగా లేదని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూస్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆయన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన ప్రశ్నించారు. కాగా మల్లన్నసాగర్ జలాశయాన్ని పార్టీ కార్యకర్తలతో కలసి పరిశీలించారు. అయితే అక్కడికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు.

## నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారం




**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్20:** నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. స్థానికత వ్యవహారంపై హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు తెలిపారు. స్థానికతను నిర్ధరిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా.. మళ్లీ కోర్టును ఆశ్రయించారన్నారు. ఆ వాదనతో విద్యార్థుల తరపు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడేళ్లు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికతను దూరం చేయకూడదని వాదించారు. మెరిట్స్‌లోకి వెళ్లేంత సమయం ఇప్పుడు లేదని.. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం చెప్పాలని సీజేఐ సూచించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా కౌన్సెలింగ్‌కు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణకు ప్రతివాదులందరికీ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్‌కు హారయ్యేందుకు అవకాశం కల్పిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## కులగణనపై రేపు అఖిలపక్ష సమావేశం



**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్20:** కులగణనను సత్వరమే చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ హెటల్ అశోకాలో ఆదివారం అఖిలపక్ష పార్టీలు, కుల, బీసీ సంఘాలతో సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.బీసీ రిజర్వేషన్లు పెంచాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లోనూ 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షలు, కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలనే డిమాండ్లపై చర్చించనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమానికి అన్ని పార్టీలు, బీసీ కుల, ఉద్యోగ సంఘాల నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.


## కాళేశ్వరంపై జస్టిస్ పీసీఘోష్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకు పనిచేసిన చీఫ్ ఇంజినీర్లు, ఎస్ఈలు, ఈఈ, డీఈఈ, ఏఈఈ, ఏఈల వివరాలను వెంటనే ఇవ్వాలని ఈఎన్సీ(పరిపాలన)కి సూచించింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ అదనపు కార్యదర్శి ఎన్.శంకర్ ఆదేశాలు జారీ చేశారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక నేపథ్యంలో ఈ వివరాలు అడిగినట్లు తెలిసింది. కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీలో ఓ బ్లాక్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీ నేపథ్యంలో ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించిన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్.. ఇందులో భాగస్వాములైన ఇంజినీర్లు, అధికారులను విచారించి అఫిడవిట్లు తీసుకుని, వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేపట్టారు. తెలంగాణ ఇంజినీరింగ్ రీసెర్చి ల్యాబొరేటరీకి చెందిన ఆరుగురు అధికారులను శుక్రవారం క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. మరోవైపు కీలకమైన వివరాల సేకరణలో కమిషన్ నిమగ్నమైనట్లు తెలిసింది. డాక్టర్ బీఆర్అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరాకృతి ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టడంతో పాటు ప్రాణహిత ప్రాజెక్టును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పరిమితం చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి మంత్రివర్గం చేసిన తీర్మానాల వివరాలను కోరినట్లు తెలిసింది. దీంతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పనులకు సంబంధించి కూడా తీర్మానాలను కోరినట్లు అత్యంత విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అయితే దీనిపై తమకు సమాచారం లేదని నీటిపారుదలశాఖ వర్గాలు తెలిపాయి. మరోవైపు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తుది నివేదిక త్వరగా అందేలా చూడటంతో పాటు, గతంలో నీటిపారుదలశాఖ నుంచి కోరిన సమాచారం కూడా ఇవ్వాలని కమిషన్ కోరినట్లు తెలిసింది. జస్టిస్ ఘోష్ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాతో సమావేశమయ్యారు. నీటిపారుదలశాఖ నుంచి రావలసిన సమాచారం గురించి చర్చకు వచ్చినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రికార్డులను అందజేయాలని రెండు నెలల కిందట కమిషన్ కోరిందని, దీనిపై నీటిపారుదలశాఖ కార్యదర్శి ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు లేఖ రాసి సమాచారం ఇమ్మన్నట్లు సమాచారం అందింది తప్ప, కోరిన వివరాలు ఇప్పటివరకు అందించలేదని కూడా కమిషన్ ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లు తెలియవచ్చింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు కూడా తాజాగా ఓ లేఖ రాసినట్లు సమాచారం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల కూడా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని కోరగా ఇప్పటివరకు రాలేదని పేర్కొన్నట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి జరిగిన అక్రమాలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఇలా అన్ని అంశాలపైన ఉన్న రికార్డులన్నీ అందజేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరినట్లు సమాచారం. విచారణలో భాగంగా సుమారు 65 మంది న్యాయవిచారణ కమిషన్ ఎదుట అఫిడవిట్లు దాఖలు చేశారు. ఇందులో ఇంజినీర్లతో పాటు ఐఏఎస్ అధికారులు, గుత్తేదారులు ఉన్నారు. మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్ కూడా ఇటీవల అఫిడవిట్ ఇచ్చినట్లు తెలిసింది. వీరందరినీ క్రాస్ ఎగ్జామినేషన్‌కు పిలవనున్నట్లు తెలిసింది. వీరు ఎక్కువమంది ఉన్న నేపథ్యంలో కమిషన్ ఓ న్యాయవాదిని కూడా నియమించుకొనే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంలో అపచారం

### - సిబిఐ విచారణకు విహెచ్ డిమాండ్



**తొలిఅక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్20:** తిరుమల శ్రీవారి లడ్డూలో నాసిరకం నెయ్యి వాడి హిందువుల మనోభావాలు దెబ్బతీసారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. ఇంతకన్నా దారునం లేదని అన్నారు. ఇది స్వామిని అవమానించడమే అన్నారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రసాదంలో పంది, చేప కొవ్వు వాడినట్లు తేలిందన్నారు. నెయ్యి సరఫరాను రెగ్యులర్ కాంట్రాక్టర్‌కు కాకుండా కొత్త వాళ్లకు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం ఇంత దారుణానికి ఒడిగడుతుందని అనుకోలేదన్నారు. కల్తీ నెయ్యి వాడిన వాళ్లను దేవుడు కూడా క్షమించడని పేర్కొన్నారు. వెంటనే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సీబీఐ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. దేవుడికి అన్యాయం జరిగిందని.. ఏ పార్టీ అయినా విచారణ జరగాల్సిందేనని చెప్పారు.

# యాదిలో సాయి చంద్..

**- ఘనంగా పుట్టిన రోజువేడుకలు..**
**- సాయి చంద్ జ్ఞాపకాలు మరువలేము ..**
**- జాతీయ మాల మహానాడు కార్యదర్శి యశోధ భాస్కర్**



**తొలిఅక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్20:** ప్రముఖ గాయకుడు సాయి చంద్ జ్ఞాపకాలు మరువలేమని మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు.శుక్ర వారం మాలమహానాడు ఆధ్వర్యంలో ప్రముఖ గాయకులు స్వర్గీయ వేద సాయిచంద్ మౌర్య జయంతి వేడుకలు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు. ముఖ్యఅతిథిగా జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ హాజరై మాట్లాడుతూ సాయి చెందిన మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటుఅని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్దెల రమేష్ అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ మయ్య వెంకన్న ఆశోద యాకుబ్ గాజుల ఉప్పలయ్య చదల ఏలియా గార అనిల్ గార శీను పల్లె నరేష్ మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహయం



**తొలి అక్షరం న్యూస్/చెన్నారావుపెట సెప్టెంబర్ 20:** చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామ శివారు లచ్చి నాయక్ తండాలో ఇటీవల మరణించిన బోడ అంబాలి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ గారు.అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించిన అనంతరం ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ బాధవత్ వీరు నాయక్ భూక్య సురేష్ ముత్యం భద్రయ్య బోనగిరి స్వామి లావుడ్యా వెంకన్న భూక్య రవి ఆకుల అశోక్ బాలు నాయక్ పూల్ సింగ్ షేక్ కయాజ్ తేజవత్ శివ భూక్య రాజు బాలు నాయక్ సురేష్ దేవేందర్ వీరు వీరన్న బావు సింగ్ బాను ప్రసాద్ వీరు బోడ పూల్ సింగ్ వీరు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం

**- మరిపెడ మండల పాస్టర్ ఆధ్వర్యంలో...**



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 20:** మహబూబాద్ జిల్లా తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ రోజు వరద బాధితులకు టిసిసీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు విజన్ బైబిల్ కాలేజ్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా దాదాపు నూట అరవై మంది వరద బాధితులకు మరిపెడ బంగ్లా పాస్టర్ల ఆధ్వర్యంలో చీరలు,దుప్పట్లు సహాయం చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా లో ని ముల్కలపల్లి, సీతారాం నాయక్ తండ, బాలిని ధర్మారం గ్రామములలో పంచడం జరిగింది. వారు మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ జెల్లా అబ్రహం వైస్ ప్రెసిడెంట్ దావీదు టీ సి సి ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ అద్భుతకుమర్ రాజ శేఖర్ పీటర్ దేవసహాయం మిఖాయిల్ రాజేష్ విజయారాజు ప్రభుదాస్ రాజబాబులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

**- కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాలతి రెడ్డి**



**తొలి అక్షరం/నర్సింహులపేట సెప్టెంబర్ 20:** మండలంలో ఇటీవలే కురిసిన భారీ వర్షానికి ముంపు గురైన ప్రాంతాల ప్రజలకి హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరద బాధితులకు మూడు వేల రూపాయలు నిత్యవసర సరుకులు పది వెయ్యిల రూపాయలు బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కి, ఎంపీ బలరాం నాయక్ కి, డిసిసి అధ్యక్షులు శ్రీ జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన. కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాలతి రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి. లింగారెడ్డి. కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్.మండల ప్రజలు హర్ష వ్యక్తం చేశారు

# అభిమాన నాయకుని కోసం..!!

**- విద్యార్థుల మధ్య అల్లం నాగేశ్వర్ రావు పుట్టిన రోజు వేడుకలు..**
**- పెన్సిల్స్ వాటర్ బాటిల్స్ పంపిణీ... - పిడిఎస్ఎస్ సేవా సంస్థ నిర్వహకుడు వెంకటేష్ ను అభినందించిన పలువురు ప్రముఖులు..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,(కేసముద్రం)సెప్టెంబర్ 20:** అభిమానం అనేది గుండెల్లో ఉండి రావాలి,డబ్బులు ఇస్తే వచ్చేదికాదునానుడి,అభిమానించే నాయకునికోసం వినూత్న ఆలోచనే పిడిఎస్-ఎస్ సేవా సంస్థ నిర్వహకుడు బనిషెట్టి విజయ వెంకటేష్ కు తట్టిందే తరువాయి పాఠశాల



విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. శుక్రవారం కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుఅల్లం నాగేశ్వరరావు జన్మదినం పురస్కరించుకొని మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్, ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 40 మంది విద్యార్థిని విద్యార్థులకు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు బనిశెట్టి.విజయ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధనను అర్థం చేసుకొని భయంతో భక్తితో చదువులో ఉన్నత శ్రేణిలో ఎదగాలని ఆకాంక్షించారు.రేపటి మీ ఎదుగుదలకు ఉన్నత స్థితికి నేటి ఈ చదివే పునాదిగా ఉంటుందని, తల్లిదండ్రులకు సమాజానికి గౌరవము కీర్తిని తీసుకురావాలని అందుకు ఈ సమయంలో భవిష్యత్తు కు బంగారుబాటలువేసుకోవాలన్నారు.మీరు మంచిగా చదువుకోవాలని చెడు అలవాట్లకు సెల్ ఫోన్ (మొబైల్) కు దూరంగా ఉండాలని,సేవా కార్యక్రమాన్ని చిన్ననాటి నుండే మీరుఅలవాటుచేసుకోవాలని,మీకు ఉన్నదాంట్లోనే కొంచెం తోటి వారికి లేని వారికిసహాయం చేయడం అలవాటుగా నేర్చుకోవాలని అప్పుడు దేవుని దీవెనలు ఉంటాయన్నారు. అందుకు తల్లిదండ్రులకు సమాజం సహాయంచేస్తుందని ఉన్నత స్థితిలోకి అది మిమ్మల్ని తీసుకువెళు తుందనివెల్లడించారు. పిల్లల ఆశీర్వాదాలు దేవుని దీవెనలతో సమానమని మీ దీవెనలు మా నాయకుడు అల్లం నాగేశ్వరరావుకు,మాకుకావాలని మీ మా మధ్యఅతనిపుట్టినరోజు చేసుకోవడం ఆనందంగా ఉందనిఅన్నారు.హెచ్ఎం రాజన్న మాట్లాడుతూ పుట్టినరోజు మా పాఠశాల విద్యార్థిని విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని మా పిల్లలకు పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్ విజయ ద్వారా ఈ రీతిగా సాయం చేయడం అభినందనీయమన్నారు.అల్లం నాగేశ్వరరావుకు మా పాఠశాల తరపున పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ తరపున జన్మదిన శుభాకాంక్షల తెలియజేశారు. ఈకార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్ భూలోకరెడ్డి, మేడి ఉపేందర్ చిరుత వెంకటేశ్వర్లు బాల్నెదూడయ్య మాంకాల సారయ్య, మన్నెం శ్రీహరి, పుల్లెంల శ్రీధర్, దేవరాజ్, ఉపాధ్యాయులు ఎం రాజన్న, ఎం శ్రీనివాస్, ఎస్ రఘు ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆరోగ్యంతోపాటు మీరు నడిపే వాహనాల ఆరోగ్యం కూడా చూసుకోవాలి

**- పోలీస్ వాహనాలను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య**




**తొలి అక్షరం/మహబూబాబాద్, సెప్టెంబర్ 20:** మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మహబూబాబాద్ సబ్‌డివిజన్ కు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను శుక్రవారం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ వాహనాలను నితరంతరంగా ప్రజాసేవలకు వినియోగించాల్సి ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని, మంచి కండిషన్ లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లను ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనం లో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా మంచి కండిషన్‌లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ, ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ, డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు. డ్రైవర్స్ సైతం వారి ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. నేత్ర పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వాహనాల ఆరోగ్యం, డ్రైవర్స్ ఆరోగ్యం ముఖ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ(ఎంటీఓ) సోములు, ఆర్.ఐ అనిల్ డ్రైవర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే నాయిని పరామర్శ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్20:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ పట్టణంలో వివిధ కారణాలతో పరామవదించిన దివంగత పాకాల జనార్దన్ రెడ్డి (రాం నగర్ ), దివంగత చాడ నరసింహారెడ్డి (ఎక్సైజ్ కాలనీ) చిత్రపటాలకు పూలు వేసి ఘన నివాళిలు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు ఉన్నారు.



# అనుమానిత తెముడ కార్యక్రమం: డాక్టర్ చైతన్య





**తొలి అక్షరం/నరసింహుల పేట, సెప్టెంబర్ 20:** నర్సింహులపేట సెక్టర్ లోని ఉపకేంద్రములో అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల కు తెమడ పరీక్ష నిర్వహించడం జరిగినది ఈ క్యాంపులో మండలం లోని.జయపురం కౌసల్యాదేవపల్లి. పెద్దనాగారం పడమటి గూడెం ముంగిమడుగు గ్రామాల నుండి రెండు వారాలకు మించి తెమడతో కూడిన దగ్గు రావడం మరియు వరుస జరము వచ్చి పోవడము బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలు కలిగినటువంటి అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల నుండి పాచి ముఖాన పొద్దున లేవగానే తెమడను ఒక పాల్కన్ ట్యూబులో 1 ml ఉండే విధంగా చిక్కటి తెముడను సేకరించడము జరుగును శుక్రవారం క్యాంపులో 32 మంది అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తుల నుండి తెమడ శాంపిల్ తీసుకుని క్యాటరిడ్జ్ బేసిడ్ న్యూక్లిక్ యాసిడ్ ఆమ్ప్లిఫికేషన్ టెస్ట్(CBNAAT... పరీక్ష) కొరకు మహబూబాబాద్ జిల్లా హాస్పటల్ సెంట్రల్ ల్యాబ్ కు పంపడం జరిగినది పరీక్ష లో పాజిటివ్ వచ్చిన వారికి వెంటనేఉచితంగా ఆరు నెలలు మందులు ఇవ్వడంతో పాటు నెలకు పౌష్టికారము నిమిత్తము 500 రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోకి జమ చేయడం జరగడంతో పాటు వారికి మందులు వాడే సమయములో ఎలాంటి సమస్యలు ఎదురైనా వారికి ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి లో వైద్యాధికారి డాక్టర్ చైతన్య సమక్షంలో వారికి కలిగిన సమస్యలను నేరుగావేసి అలాంటి వాటికి మందులు ఇవ్వడంతో పాటు సలహాలు సూచనలు వాడే విధానాన్ని వారికి తెలియజేస్తూ వారి ఆరోగ్యాన్ని పరిరక్షించబడే విధంగా ప్రతినెల కేర్ అండ్ హెల్త్ సపోర్ట్ మీటింగ్ అనేది క్షయ వ్యాధిగ్రస్తులకు కండక్టు చేయడం జరుగుతున్నది ఇప్పటివరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి మరియు నరసింహుల పేట రెండు మండలాల లో కలిపి 72మంది మందులు వాడుతున్నారు దీనిలో 42 మంది క్షయ వ్యాధి నుండి పూర్తిగా విముక్తి పొందడం జరిగినది ఈ లాంటి క్యాంపులు నెలకు నాలుగు నిర్వహించడం జరుగును ఈ క్యాంపులో టిబి నో తదితరుల రోగాలను పరిశీలిస్తున్నామని వైద్య అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నోడల్ పర్సన్ చలపతి రావు. సీనియర్ సూపర్వైజర్ సాయి కృష్ణ. ఏఎన్ఎం ప్రసన్నకుమారి. ఆశాలు శ్రీలత. విజయ. జి జ్యోతి. సరిత. సరస్వతి. తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధి వినాయకుని ప్రత్యేక పూజ వేడుకల్లో "సమ్మిగౌడ్ "

**- మండల వ్యాప్తంగా సమ్మి గౌడ్ సేవలు భేష్..**





**తొలి అక్షరం/నెల్లికుదురు,(కేసముద్రం)సెప్టెంబర్ 20:** సిద్ధి వినాయక ప్రత్యేక వేడుకల్లో సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు .శుక్రవారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో కల్వల "సిద్ధి వినాయక భక్తమండలి"విగ్నేశ్వర పూజా కార్యక్రమంలో సిద్ధి వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వల గ్రామంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కమిటీ సభ్య లు ఆహ్వానం మేరకు ఆదిదేవుడు గణేశుడికి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ కల్వల గ్రామ ప్రజలు సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో పాడిపంటలతో సంపన్నులు కావాలని ఆకాంక్షించారు.కమిటీ అధ్యక్షులు ఓరుగంటి వెంకన్న,కొంతం శ్రీనివాస్,బొగ్గుల చంద్రం,మాచర్ల రమేష్, కూన మురళి, కుదురుపాక నాగేశ్వర్, కుదురుపాక ఏకాంతం, ఓరుగంటి కృష్ణమూర్తి, చిరగాని యాదగిరి, పాల సంజీవ, కుదురుపాక కళ్యాణ్, బెతు విజయ్,కొదురుపాక వెంకన్న, నీలం జిలాని, కొంతం రవి,పొడేటి దినేష్,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా మండల అధ్యక్షురాలు కొంతం స్వరూప, స్రవంతి, జయమ్మ, చంద్రమ్మ, కుదురుపాక జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవఖానాలో హెచ్ఐవి స్క్రినింగ్ పరీక్షలు కౌన్సిలింగ్ నిర్వహించాలి

**- డిఎంహెచ్ఓ డాక్టర్ మురళిధర్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్20:** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ( పల్లె దవఖానా ) ల్లో ఇక నుండి హెచ్ఐవి



స్క్రినింగ్ పరీక్షలు,కౌన్సిలింగ్ నిర్వహించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ మురళిధర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో ఏంఎల్హెచ్పి డాక్టర్ లు, సంబందిత ఏఎన్ఎంలకు హెచ్ఐవి స్క్రినింగ్ పరీక్షలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవికి సంబంధించిన వివిధ అంశములతో పాటు టెస్టింగ్ మార్గ దర్శకాలను అలాగే టెస్టింగ్ విధానాన్ని చూపించడం జరిగింది. ప్రస్తుతం ఐసిటిసి లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ పరీక్షలు అందుబాటులో ఉండగా ఇక నుండి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కూడా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వివిధ లైంగిక సంబందిత వ్యాధులను వివరించి హైరిస్క్ గ్రూప్ లు,గర్భిణీ స్త్రీలకు తగిన కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం,డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, క్లస్టర్ ప్రోగ్రాం ఇన్చార్జి జ్యోతి, కౌన్సిలర్ రమేష్, కెవి రాజు,రామకృష్ణ, సారయ్య , పల్లె దవాఖాన వైద్యాధికారులు,ఎంఎల్హెచ్పి లు తదితరుల పాల్గొన్నారు.



# అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు కొని తెచ్చుకోవద్దు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్20:** గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం,లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొని తెచ్చుకోవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ విజ్ఞప్తి చేశారు.ఐడిఓసి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్ మురళీధర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కమిటీ ఛైర్మన్ అధ్యక్షతన గర్భస్త పూర్వ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ...లింగ నిర్ధారణ,బాలికల పట్ల వివక్షత, ఎంటిపి చట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు మరియు స్వచ్ఛంధ సంస్థలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.ఎంటిపి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు.జిల్లాలో గుర్తింపు లేని, అర్హత లేని వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం,ఎంటిపి కిట్స్ ద్వారా అబార్షన్ కు ప్రయత్నించడం, అటువంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని పిహెచ్‌సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలలో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం మాట్లాడుతూ...ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5 తేదీ లోపల ఫామ్‌ఎఫ్ ప్రతులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యలయంలో సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్ రావు,డాక్టర్ సుధీర్ రెడ్డి,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జగదీశ్వర్, సిడిపిఓ శిరీష,డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్,గవర్నమెంట్ ప్లీడరు వెంకటస్వామి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె.ప్రసాద్, కే. వి. రాజు,రామకృష్ణ,అరుణ్ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ చేసే సేవలు పేదల పక్షాన అండగా నిలుస్తాయి

- గుడ్ విల్ విజిట్ ప్రోగ్రాం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు
- ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు రవిచంద్రన్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్20:** వాసవి క్లబ్ చేసే సేవలు పేదల పక్షాన అండగా నిలుస్తాయని ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు రవిచంద్రన్ అన్నారు.చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు రవిచంద్రన్ గుడ్ విల్ విజిట్ ప్రోగ్రాం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వాసవి మాత గీతాలపన అనంతరం వాసవి క్లబ్ సేవలు గురించి మాట్లాడుతూ.... వాసవియన్స్ పలు సేవా కార్యక్రమాలు సిల్వర్ స్టార్ క్లబ్ తరఫున బాగా చేశారని అన్నారు.క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ అన్నీ సక్సెస్ చేసి బెస్ట్ క్లబ్ అవార్డు కైవసం చేస్తుందని సిల్వర్ పిన్, స్టార్ క్లబ్ హోదా పొందిందని గుర్తు చేశారు ఇలాంటి సేవలు ఇంకా చేయాలని మా వంతు సహాయ సహకారంగా ఎప్పుడు ముందుంటామని తెలియజేశారు.సిల్వర్ స్టార్ క్లబ్ సభ్యులు నాల్ల ప్రశాంత్ తమ్ముడు దివంగత నాల్ల హరిత్ జ్ఞాపకార్థంగా చినవంగర దగ్గరలో బీసీ తండా వద్ద సుమారు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు వెచ్చించి బస్సు షెల్టర్ ను ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించడం జరిగింది. అనంతరం వలస కూలీలకు 20 మందికి చీరల ను అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ సురేష్,ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల విశ్వప్రసాద్,కోశాధికారి రేవూరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గుండా శ్రవణ్,సలాహా కమిటీ సభ్యులు విద్యాసంకల్ప వనమాల నాగేశ్వరరావు, బోనగిరి శంకర్,సహాయ కార్యదర్శి రేవూరి శ్రీధర్,మచ్చ సుధాకర్,వనమాల ప్రకాష్,తాటికొండ శ్రీనివాస్, వనమాల వెంకన్న,మునుగోటి మధు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు గౌరీశంకర్,జిల్లా గవర్నర్ గంప సాంబమూర్తి వారి కార్యవర్గం,మంచినీళ్ల నవీన్,సామరామూర్తి,గోపారపు రామా ఉపేందర్,చిదుఃరాల రవి తదితరులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.




# మహాలయ పక్షం అంటే ఏమిటి ?

- మహాలయ అమావాస్య ఎప్పుడొస్తుంది?
- పురోహితులు దాస్యం రంగనాధ స్వామి





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్20:** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామం. మరణించిన పితృదేవతలకు సాహిత్య రూపేణా భోజన పదార్థాలు ఇవ్వడం అనేది మహాలయ పక్షం అంటారు.అర్చక పురోహితులు దాస్యం రంగనాధ స్వామి విశ్లేషణ.ఈ మాసం సెప్టెంబర్ 18 వ తేది నుండి అక్టోబర్ 2 వ తేది వరకు ఈ 15 రోజులను మహాలయ పక్షం అంటారు.మహాలయ పక్షం ఈనెల సెప్టెంబర్ 18 న ప్రారంభమై,అక్టోబర్ 2వ తేదీన గురువారం మహాలయ అమావాస్యతో పూర్తవుతుంది. ఈ మహాలయ పక్షంలో ఉదయమే మీ ప్రధాన ద్వారం ముందు లోపల నిలబడి చేతులు జోడించి, మీ పితృదేవతలను స్మరించి, వారికి నమస్కారము చేస్తూ....నేను పితృ పక్షము పాటించుటకు అశక్తుడను. కావున నన్ను మన్నించు మీ దీవెనలు అందచేయండి అని మనస్సులో ప్రార్ధన చేయడం ద్వారా శుభఫలితాలు ఉంటాయని శాస్త్రాలు చెప్తున్నాయి.మహాలయా పక్షమున పితృదేవతలకు శ్రాద్ధ కర్మలు నిర్వహించవచ్చు.భాద్రపదమాసంలోని శుక్లపక్షం దేవతాపూజలకు ఎంత విశిష్టమైనదో,బహుళ పక్షం పితృ మాతృ దేవతాపూజలకు అంత శ్రేష్ఠమైనది వారు సంతసిస్తారు.పితృదేవతలకు ప్రీతికరమైన పక్షం గనుక దీనికి పితృపక్షమని,మహాలయ పక్షమని పేరు.ఈ పక్షం ముగిసే వరకు ప్రతిరోజూ పితృదేవతలకు తర్పణ,శ్రాద్ధ విధులను నిర్వహించాలి. కుదరని పక్షంలో తమ పితృదేవతలు ఏ తిథినాడు మృతిచెందారో,ఈ పక్షంలో వచ్చే అదే తిథినాడు శ్రాద్ధం నిర్వర్తించాలి తండ్రి జీవించి,తల్లిని కోల్పోయినవారైతే ఈ పక్షంలో వచ్చే నవమి నాడు తర్పణ, శ్రాద్ధ విధులను ఆచరించాలి.తల్లీ తండ్రీ ఇద్దరూ లేనివారు ఈ పక్షాన తప్పక పితృకర్మలు చేయాలి.ఈ పక్షమంతా చేయలేనివారు ఒక్క మహాలయ అమావాస్య (అక్టోబర్ 2 వ తేది) నైనా తప్పక చేసి తీరాలి,లేకపోతే వారి వంశము వృద్ధి చెందదు, మచ్చుకు ఒక ఉదాహరణ దానశీలిగా పేరుపొందిన కర్ణుడికి మరణానంతరం స్వర్గం ప్రాప్తించింది.ఆయన స్వర్గలోకానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఆకలి,దప్పిక కలిగాయి. ఇంతలో ఒక ఫలవృక్షం కనిపించింది.పండు కోసుకుని తిందామని నోటి ముందుంచుకున్నాడు. ఆశ్చర్యం ఆ పండు కాస్తా బంగారపు ముద్దగా మారిపోయింది.ఆ చెట్టుకున్న పండ్లే కాదు, మిగతా ఏ చెట్టు పండ్లు కోయబోయినా అదే అనుభవం ఎదురైంది. ఇలా లాభం లేదనుకుని కనీసం దప్పిక యినా తీర్చుకుందామనుకుని సెలయేటిని సమీపించి దోసిట్లోకి నీటిని తీసుకుని నోటి ముందుంచుకున్నాడు. ఆ నీరు కాస్తా బంగారపు నీరుగా మారిపోయింది.స్వర్గలోకానికెళ్లాక అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురైంది.దాంతో కర్ణుడు తాను చేసిన తప్పిదమేమిటి,తనకిలా ఎందుకు జరుగుతున్నదని వాపోతుండగా కర్ణా నీవు దానశీలిగా పేరు పొందావు, చేతికి ఎముక లేకుండా దానాలు చేశావు. అయితే ఆ దానాలన్నీ బంగారం, వెండి, డబ్బు రూపేణా చేశావు గానీ, కనీసం ఒక్కరికి కూడా అన్నం పెట్టి ఆకలి తీర్చలేదు.అందుకే నీకీ దుస్థితి ప్రాప్తించింది అని అశరీరవాణి, అకాషవాణి పలుకులు వినిపించాయి. కర్ణుడు తన తండ్రి అయిన సూర్యదేవుని వద్దకెళ్లి పరిపరివిధాల ప్రాధేయపడగా,ఆయన కోరిక మేరకు దేవరాజయిన ఇంద్రుడు కర్ణునికి ఒక అపురూపమైన అవకాశమిచ్చాడు.నీవు వెంటనే భూలోకానికెళ్లి అక్కడ అన్నార్తులందరికీ అన్నం పెట్టి, మాతాపితరులకు తర్పణలు వదిలి తిరిగి రమ్మన్నాడు.ఆ సూచన మేరకు కర్ణుడు భాద్రపద బహుళ పాడ్యమి నాడు భూలోకానికి చేరాడు.అక్కడ పేదలు, బంధుమిత్రులు అందరికీ అన్నసంతర్పణ చేశాడు. పితరులకు తర్పణలు వదిలాడు. తిరిగి అమావాస్యనాడు స్వర్గానికెళ్లాడు. ఎప్పుడైతే కర్ణుడు అన్న సంతర్పణలు, పితృతర్పణలు చేశాడో అప్పుడే ఆయనకు కడుపు నిండిపోయింది, ఆకలి తీరింది. కర్ణుడు భూలోకంలో గడిపి, తిరిగి స్వర్గానికెళ్లిన ఈ పక్షం రోజులకే మహాలయపక్షమని పేరు.ఈ మహాలయ పక్షములో చివరి రోజే మహాలయ అమావాస్యగా పిలుస్తారు.కావున ప్రతి ఒక్కరు కులాలకు, మతాలకు అతీతంగా మీ కుటుంబంలో, స్నేహితుల్లో,గురువుల్లో మరణించిన మీ మీ పితృదేవతలకు తిల శ్రాద్ధం కానీ, అన్న శ్రాద్ధం కానీ సమర్పించి వారి అనుగ్రహం పొంది మీ వంశాభివృద్ధికి వారి ఆశీస్సులు పొందగలరు.ఈ రోజుల్లో చనిపోయిన వారికీ పుత్రులు లేకపోయినా కూతుర్లు కూడా కడుపునిండా కన్నందుకు ఋణం తీసుకునే విధంగా పురోహితులకు భోజనం పదార్థాలు తృప్తి గా ఇస్తున్నారు.ఈ మధ్య మాసికమే కదా శ్రాద్దమే కదా అని నిర్లక్ష్య ధోరణితొ వెలితి తక్కువగా అర్చకులు కుటుంబం వండుకుని తినే విధంగా ఇవ్వడం లేదు అది మహా దోషంము అని తెలియడం లేదు మార్పు తో మంచి ధనాధర్మములతో ఇంటల్లిపాధి పురోహితుడి సంతోషమే శ్రీరామ రక్ష, సర్వే జనా సుఖినోభవంతు.

# నిందితుడికి 20 ఏళ్లు జైలు శిక్ష

**తొలి అక్షరం/చిట్యాల, సెప్టెంబర్ 20:** ఘనపురం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన (బాధితురాలైన మైనర్ బాలిక తండ్రి) ఇచ్చిన దరఖాస్తు మేరకు నిందితుడైన ఎలబద్రి సురేశ్ తండ్రి: సారయ్ గ్రామం: పోనగండ్ల, రేగొండ మండలం అప్పటి SI శ్రీ. ఎస్. రాజన్ బాబు ఘనపురం (ములుగు) పోలీసు స్టేషన్ నందు కేసు నంబరు 113/2020 రేప్ మరియు పోక్సో చట్టాల ప్రకారం నమోదు చేశారు. భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జ్ షీట్ కోర్టులో ఫైల్ చేసినారు. ట్రయల్ సమయంలో ఏ సంపత్ రావు, ఎస్‌డిపిఓ, భూపాలపల్లి ప్రస్తుత చిట్యాల సీఐ డీ. మల్లేశ్, మరియు ప్రస్తుత ఘనపురం ఎస్సై ఆర్. అశోక్ ప్రత్యేక చొరవ తీసుకొని సకాలంలో సాక్షులను పి శ్వేత, కోర్ట్ డ్యూటి ఆఫీసర్ ద్వారా కోర్టు లో ప్రవేశపెట్టగా, విచారించిన పోక్సో కేసుల ప్రత్యేక కోర్ట్ జడ్జి పి. నారాయణ బాబు సదరు నిందితుడికి ఈ రోజు శుక్రవారం అనగా తేదీ 20.09.2024 రోజున 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 10,000/- జరిమానా విధించినారు.

# ఆపదలో ఉన్నారంటే నేనున్నానంటూ ఆర్థిక సాయం

- ఎస్ఎమ్ హుస్సేన్ ఉపాధ్యాయుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం



**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 20:** ఇనుగుర్తి మండలంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన ప్రవేట్ ఉపాధ్యాయుడు మురళీ మోహన్ కుటుంబానికి ఎస్ ఎమ్ హుస్సేన్ పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక మంచి ఉపాధ్యాయుని కోల్పోయినందుకు ఇనుగుర్తి శోకసంద్రంలో మునిగిపోయిందని, ఉపాధ్యాయ వృత్తిలో అతను చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా అన్నారు. పెద్ద వెంకన్న,రహీమ్,యాకుబ్ పాషా,మెహబూబ్ పాషా,సుధాకర్,కందునూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సేవా మార్గంలో తల్లిదండ్రులు నేటికీ ఆచరించడం గొప్ప విషయం: ఏఎస్ఐ వెంకన్న

- 150 మంది విద్యార్థులకు పలు రకాల పరికరాలు పంపిణీ



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 20:** సేవా మార్గంలో తల్లిదండ్రులు నేటికీ ఆచరించడం గొప్ప విషయమని ఏఎస్ఐ వెంకన్న పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నరసింహ పురం బంజార శివారు లాలితండా చెందిన గుగులోత్ భీముడు పద్మ కుమారుడు చంద్రకాంత్ మరణించగా ఆయన జ్ఞాపకార్థం 28వ పుట్టినరోజు సందర్భంగా 150 మంది విద్యార్థులకు ఫ్యాడ్స్, నోటుబుక్స్, భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ఏఎస్ఐ వెంకన్న, హై స్కూల్ హెచ్‌ఎం వెంకటరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్, లాలితండ ప్రధానోపాధ్యాయురాలు తదిత రులు పాల్గొని పలువ పలు రకాల వస్తువులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నరసయ్య, సమ్మయ్య, మల్సూర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన



**తొలిఅక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్ 20:** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని శుక్రవారం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు శానిటేషన్ పై జడ్పీ సీఈవో నర్మదా అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ఎస్సీ హాస్టల్లో పలు రికార్డు పరిశీలించిన ఆమె వార్డెన్ కు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, డాక్టర్ చైతన్య, ఎం పిఓ కిన్నెరయాకయ్య, వార్డెన్ ఏలేందర్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్20:** ఎటువంటి అనుమతులు లేకుండా పెద్దమ్మగడ్డ దళితులు సమాదులను కూల్చి వేసిన అధికారులు.దళితుల సమాదులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య.ఎన్నో ఏళ్లుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్ష్యారాశ్యత వలన మ్యుటేషన్ గాని,పట్ట చేసుకోవడం గాని చేయలేదు.ఇదే అధనుగా చేసుకుని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకుని అన్యాయంగా కూలగొట్టారు.ఈ మేరకు వారి ధర్నాకు మద్దతు తెలిపి దోషులను చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు.నగరంలో లాండ్ ఆర్డర్ లేకుండా సమస్య నిర్మూలన చేసేలా సీపీ కి,రాష్ట్ర ముఖ్యమంత్రి కి విషయం తెలియజేస్థానని అన్నారు.

# 15 ఏళ్లు దాటిన వాహనాలకు రోడ్లపైకి నో పర్మిషన్

## జనవరి నుంచి అమలుకు రేవంత్ సర్కార్ ప్లాన్...

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** కాలుష్యానికి కారణమయ్యే వాహనాలను స్క్రాప్ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. 2025 జనవరి ఒక్కటి నుంచి 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉన్న వాహనాలను, ఫిట్ నెస్ పరీక్షల్లో ఫెయిలైన వాహనాలను రోడ్లపైకి అనుమతించరు. లేదా ఇలాంటి వాహనాలను రిజిస్ట్రేషన్ కూడా చేయవద్దని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.**వాహనాలకు ఫిట్ నెస్ పరీక్షలు....** ఫిట్ నెస్ పరీక్షల్లో పాసైన వాహనాలు గ్రీన్ ట్యాక్స్ చెల్లిస్తే మరో మూడు నుంచి ఐదు ఏళ్ల పాటు పనిచేసేందుకు అనుమతిస్తారు. అయితే 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్ చేయనున్నారు. ఇలాంటి వాహనాలను ప్రభుత్వ శాఖల్లో పది వేలు ఉన్నాయి. దిల్లీలో మాత్రమే ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాలు ప్రతిపాదించిన విధానాలను తెలంగాణలో కూడా అమలు



చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. **గ్రేటర్ లో ఇరవై లక్షల వాహనాలు....** తెలంగాణలో15 ఏళ్లు దాటిన వాహనాలు 30 లక్షలకు పైగా ఉన్నాయి. అయితే గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోనే ఈ వాహనాలు ఏరవై లక్షలున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో పదిహేడు లక్షల ద్విచక్రవాహనాలు, 3.5 లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు,ఇరవై వేల ఆటోరిక్షాలున్నాయి. **స్క్రాప్ చేయాల్సిన లిస్ట్ లో 1000 ఆర్టీసీ బస్సులు...** పదిహేను ఏళ్లు దాటిన వాహనాల జాబితాలో వెయ్యి ఆర్టీసీ బస్సులున్నాయి. పలు విద్యా సంస్థల బస్సులు రెండు వేలు పదిహేను ఏళ్లు దాటినట్టుగా అధికారులు గుర్తించారు. పాత వాహనాలను స్క్రాప్ చేసిన యజమానులకు మోటార్ వాహనాల పన్నుపై పది నుంచి పదిహేను శాతం వరకు రాయితీని ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు 15 ఏళ్లు దాటిన వాహనాలతో వెయ్యి రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో ఈ వాహనాలతో 1,306 ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 418 మంది చనిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్లు పైబడిన వాహనాలు తరచుగా పాడైపోతున్నాయని రోడ్డు భద్రతా నిపుణులు చెబుతున్నారు.

---

# సెమీ కండక్టర్ల రంగంలో విప్లవాత్మక మార్పులకు

## ఐటీ రంగం సిద్ధం కావాలి: మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

**తొలి అక్షరం/రాయదుర్గం, సెప్టెంబర్ 20 :** ఇప్పుడు ప్రతీ రంగంలో సెమీకండక్టర్ల పాత్ర ఎంతో కీలకంగా ఉందని వీటి ఉత్పత్తికి, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంగా ఉంటున్నప్పటికీ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్లు మన దేశంలో నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన రాయదుర్గంలోని ఆర్బిట్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాలుక రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి ఈ సందర్భంగా పలు ఐటీ కంపెనీలు, సెమీ కండక్టర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వారితో మంత్రి మాట్లాడుతూ సెమీ కండక్టర్ల రంగంలో విప్లవాత్మక మార్పులకు ఐటీ రంగం సిద్ధం కావాలని సూచించారు. భవిష్యత్‌లో సెమీకండక్టర్ల వినియోగం అవసరాలు బారీగా పెరగనున్నాయని అన్నారు వాటికి అనుగుణంగా స్టార్టప్ కంపెనీలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమ ఇండస్ట్రీ నీడ్స్ కోసం సిద్ధం



చేసుకుంటే బాగుంటుందని మంత్రి కోరారు. ప్రస్తుతం మన దేశం చైనా, తైవాన్ నుంచి పెద్ద ఎత్తున సెమీకండక్టర్లను దిగుమతి చేసుకుంటున్నామని ఆ దేశాలుగా ధీటుగా మన దేశం వీటి ఉత్పత్తిలో ముందుకు రావాలంటే కేంద్ర ప్రభుత్వం సహకరించాలని అన్నారు. బాగా చదువుకున్న కుటుంబాల నుంచే కాకుండా ప్రస్తుతం రైతు, సాధారణ కుటుంబాల నుంచి కూడా యువకులు బాగా చదువుకొని ఈ రంగాల వైపు వస్తున్నారని ఈ కంపెనీలు ముందుకెళ్ళేందుకు దేశంలోనే అగ్రభాగాన నిలిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీల మీద ఐటీ కంపెనీలు దృష్టి పెట్టాలని సూచించారు. ఈ మధ్య నగరంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు నిర్వహించినట్లు గుర్తు చేశారు. అనంతరం వాలుకా సొల్యూషన్స్ ఫౌండర్ సునీల్ జాస్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్టార్టప్ కంపెనీలను బాగా ప్రోత్సహిస్తున్నదని దీని వల్ల యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభ్యమవుతాయని తెలిపారు.

---

# ఎంత పుణ్యాత్ముడివయ్యా

## మురళీ

**తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 20:**

ఏ నోటా నీ పేరే !
ప్రతి అడుగు నీ ఇంటివైపే.
ఊరికి ఉపకారము
ఉపాధ్యాయున్ని మించి
ఎవ్వరూ చెయ్యలేరని,
ఊరి జనుల మూగరోదన
నీ మేలు కోరే జనుల వేధన
చూస్తుంటే తెలుస్తుంది
"ఉత్తమ" ఉపాధ్యాయునికి
ఊరు అర్పించిన "నివాళి".
"కాకి" బతుకు ఎందుకయ్య
కళకాలం.
"కోకిల" గానం వినిపించదు
ఎల్లకాలం.
పిల్లలూ, దేవుడూ చల్లనివారే
కల్లకపటమెరుగని కరుణామయులే.
పిల్లలతో కూ(ఆ)డినావు
దేవుడిని చేరినావు.
బతికినంత కాలం
చదువుల బ(గు)డిలోనే గడిపినావు.
అమ్మా,నాన్నల మరిపించే
"అన్న"మూ తినిపించినావంట.
"ఒడి" పిల్లలకంటే "బడి" పిల్లలనే
ప్రేమించినావంట.
నీ మిత్రులు, భార్యాపుత్రుల
బాదపెట్టి వెళ్ళినావు మురళీ !
అందుకో



- మా అందరి అశృ "నివాళి"
- మీ ...... రాజిరెడ్డి శీలం.

---

# పిఆర్టియు మండల కార్యవర్గం ఎన్నిక..



**తొలి అక్షరం/భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 20 :** భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని శ్రీ హర్షిత డిగ్రీ కళాశాల ఆవరణలో పీఆర్టీయు కాటారం మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిఆర్టియు మండల అధ్యక్షుడిగా,ఆంగోతు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా అనపర్తి తిరుపతి, అసోసియేట్ అధ్యక్షులుగా సతీష్, మండల మహిళా ఉపాధ్యక్షులుగా ఎస్ శైలజ, మండల మహిళ కార్యదర్శిగా జి, గీత, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, జిల్లా ఎన్నికల పరిశీలకులు రేగురి సుభాకర్ రెడ్డి, తెలిపారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను జిల్లా సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రేగురు సుభాకర్ రెడ్డి, మాట్లాడుతూ 317 %+ూ% వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను వారి యొక్క స్థానిక జిల్లాలకు పంపించే విధంగా, సిపిఎస్, విధానాన్ని రద్దుపరిచి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని,ఉన్నటు వంటి సమస్యల కొరకు కృషి చేస్తానని జిల్లా పిఆర్టీయు నాయకులు రేగురీ సుభాకర్ రెడ్డి, అన్నారు. కాటారం మండల పిఆర్టీయు ,టీజీ నూతన అధ్యక్షులు అంగోతు రవీందర్, మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఎన్నికకు సహకరిం చిన జిల్లా అధ్యక్షులు, రేగురి సుభాకర్ రెడ్డి, మండల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం జీవో జారీ చేసినందుకు

## సీఎం రేవంత్‌కి ధన్యవాదాలు: మంత్రి పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** తెలంగాణకు చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ విప్ ఆది శ్రీనివాస్ గల్ఫ్ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, గల్ఫ్ దేశాల్లో కార్మికులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.అలాగే, గల్ఫ్ కార్మికుల కష్టనష్టాలను అధ్యయనం చేయడానికి ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయడం, గల్ఫ్ వర్కర్ల కుటుంబాల సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణిని ఏర్పాటు చేయడం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో ప్రాధాన్యతనివ్వడం వంటి అంశాలతో ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో గల్ఫ్ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం

## అండగా ఉంటుంది: సీఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.మంత్రి పొన్నం ప్రభాకర్ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి నేరెళ్ల బాధితులు సచివాలయంలో ముఖ్యమంత్రి తో భేటీ అయ్యారు. 2017 నాటి ఘటనల్లో ఇసుక లారీల వల్ల మనుషుల ప్రాణాలు పోతున్నాయని అడిగినందుకు తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బాధితులు ఆరోపించారు. బాధ్యులైన పోలీస్ అధికారులతో పాటు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీస్ సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని బాధితులు సీఎంకు విజ్ఞప్తి చేశారు.



# ఆటో యూనియన్ అధ్యక్ష ఎన్నికకు

## షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమిటీ

**తొలి అక్షరం/మంథని, సెప్టెంబర్ 20 :** మంథని పట్టణంలో మైత్రి ఆటో యూనియన్ అధ్యక్షుడి ఎన్నికకు ఎన్నికల కమిటీ కార్యవర్గ సభ్యులు షెడ్యూల్ విడుదల చేశారు. షెడ్యూల్ వివరాలు:22-9-2024 ఆదివారం రోజున ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ.24-9-2024 రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విత్ డ్రాలు. అదే రోజు సాయంత్రం 3:30 గంటలకి అభ్యర్థుల గుర్తులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 27-92024 రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఎన్నికలు నిర్వహించబడును. ఒక నిమిషం ఆలస్యమైన ఓటు వేయడానికి అర్హులు కాదు. ఎలక్షన్ బరిలో ఉండే అభ్యర్థులు 3 వేల రూపాయలు చెల్లించాలీ. విత్ డ్రా అయిన అభ్యర్థులకి అదే రోజు డబ్బులు తిరిగి ఇవ్వబడును. బరిలో ఉన్న అభ్యర్థులు 30 ఓట్ల కన్నా తక్కువ వస్తే ఆ డబ్బులు యూనియన్ కు వర్తించును. ఆ డబ్బులు తిరిగి ఇవ్వబడదు. ఈ విషయం గమనించగలరు. ఎలక్షన్ నిర్వహించు స్థలం గోదావరి నది తీరాన కమిటీ నిర్వహించడం జరిగింది.ఈ ఎలక్షన్ కమిటీ సభ్యులుగా వంగరి సత్యనారాయణ, ఆర్లస్వామి, వేల్పుల సాగర్ ఒక ప్రకటనలో తెలియజేశారు..

# దేవర ప్రత్యేక షోలకు అనుమతి ?

**- త్వరలోనే వెలువడనున్న ప్రకటన**





ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'దేవర'. జాన్వీకపూర్ కథానాయిక. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకురానున్న ఈ మూవీ 'దేవర: పార్ట్-1' సెప్టెంబరు 27న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ అభిమానులకు శుభవార్త చెప్పబోతోంది. 'దేవర' స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అగ్ర కథానాయకుల సినిమాల విడుదల సమయంలో ప్రీమియర్ షోలను ప్రదర్శిస్తుంటారు. అంతేకాదు, మొదటివారం టికెట్ ధరలపెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. 'దేవర' చిత్ర బృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కలిసి స్పెషల్ షోలు, టికెట్‌ధరల పెంపునకు అనుమతివ్వాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం జీవోను విడుదల చేయనున్నారు. తొలిరోజు అర్ధరాత్రి 1గంట షోకు అనుమతివ్వడంతో పాటు, రోజూ ఆరు ఆటలను 14 రోజుల పాటు ప్రదర్శించేందుకు కూడా ఓకే చెప్పారట. సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంపునకు అనుమతి కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.

## హరిహరవీరమల్లు కోసం

# పవన్ అడుగులు

**- రెగ్యులర్ షూటింగ్లోఓ పాల్గొనేందుకు ఓకే**

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు'. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. ఏడాదిగా పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. పవన్ పాత్రకు సంబంధించి 20 రోజుల షూట్ మాత్రమే మిగిలిఉంది. దీంతో తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు పవన్‌కల్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రిగా తీరిక లేకుండా ఉన్న ఆయన సినిమా షూటింగ్‌కు తాజాగా సమయాన్ని కేటాయించారు. ఈనెల 23న విజయవాడలో 'హరిహర వీరమల్లు' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఇందులో పవన్ సహా కీలక నటీనటులు పాల్గొంటారు. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు. జ్యోతికృష్ణ దర్శకత్వంలో పాన్ ఇండియాగా తెరకెక్కనున్న ఈ మూవీ ఈ ఏడాది చివరికి ప్రేక్షకుల ముందుకురానుంది. షూటింగ్ కోసం విజయవాడ పరిసర ప్రాంతాల్లో బ్లూమ్యాట్ సెట్‌ను సిద్ధం చేశారు. అందులోనే దర్శకుడు జ్యోతికృష్ణ ముఖ్య తారాగణంపై కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో పవన్ కూడా సెట్‌లో అడుగుపెట్టనున్నారు. దీనికి తగ్గట్లుగానే మరోవైపు నిర్మాణానంతర పనుల్ని చకచకా పూర్తి చేస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరి హర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమ్‌ఖేర్, బాబీ దేవోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఏ.ఎం.రత్నం.




# ఓటీటీలోకి వచ్చేసిన మారుతీనగర్ సుబ్రమణ్యం

రావు రమేశ్ ప్రధాన పాత్రలో రూపొందిన 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమా నెల రోజుల్లోపే డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇంద్రజ , అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్, అన్నపూర్ణమ్మ, ప్రవీణ్, అజయ్ ఇతర పాత్రల్లో నటించగా లక్షణ్ కార్య దర్శకత్వం వహించాడు. ప్రముఖ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ భార్య తబిత ఈ చిత్రానికి సమర్పకురాలిగా వ్యవహరించింది. ఆగస్టు 23న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అద్భుతమైన టాక్‌తో మంచి విజయం సాధించింది. కథ విషయానికి వస్తే.. మారుతీనగర్‌లో నివసించే ఓ నిరుద్యోగి సుబ్రమణ్యం (రావు రమేష్). చాలా ప్రభుత్వాలకు ప్రయత్నించినా ఏది రాదు. చివరకు టీచర్ జాబ్ వచ్చినప్పటికీ అది కాస్త కోర్టులో ఉండడంతో 25 సంవత్సరాలు ఏ పనీ లేకుండా భార్య కళారాణి (ఇంద్రజ) జీతం మీద ఆధార పడుతుంటాడు. అలాంటిది సడన్‌గా ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం అకౌంట్‌లో రూ.10 లక్షల డబ్బు జమ కావడంతో ఎగిరి గంతేస్తారు. తొందరలో తమ జల్సాల కోసం తండ్రీ కొడుకులిద్దరు ఆ డబ్బును ఖర్చు చేస్తారు. ఈ క్రమంలో అసలు విషయం తెలిసి ఏం చేశారు, ఇంతకీ ఆ డబ్బు ఎవరిది? వారి అకౌంట్‌లో ఎందుకు పడింది, అర్జున్, కాంచనల ప్రేమ విజయవంతం అయిందా ? సుబ్రమణ్యం ప్రభుత్వ ఉద్యోగం పరిస్థితి ఏమైందన్నదే కథ.




# అక్కినేని దంపతులది ఆదర్శ దాంపత్యం

**- ఒకరంటే ఒకరికి ప్రాణంగా సాగిన జీవితం**

అక్కినేని, అన్నపూర్ణ దంపతులది ఆదర్శ జీవితం. ఒకరంటే ఒకరికి ప్రాణం. జీవితాంతం అలానే గడిపిన ఆదర్శ దంపతులు వారు అని చెప్పవచ్చు . చలనచిత్ర పరిశ్రమ అంటే ఒక మాయా ప్రపంచం. అందుకే సినిమా వాళ్లకు పెళ్లి సంబంధాలంటే భయపడేవాళ్లు ఎక్కువే. అయినప్పటికీ 'బాలరాజు'గా అప్పటికే ప్రేక్షకుల హృదయాల్ని కొల్లగొట్టిన అక్కినేని నాగేశ్వరరావునే పెళ్లాడతానని భీష్మించిన అన్నపూర్ణ మరీ పెళ్లాడింది . 1949 ఫిబ్రవరిలో ఆమెను పెళ్లాడింది మొదలు 2011 డిసెంబర్‌లో ఆమె మరణించేంత వరకూ తన హృదయంలో ఆమెను దాచుకున్నారు అక్కినేని. దాదాపు డెబ్భై మంది నాయికల సరసన ఆయన నటించారు. వాళ్లలో కొంతమందితో సంబంధాలు అంటగట్టి అన్నపూర్ణ మనసులో ఆయనపై విష బీజాలు నటడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఎంతటి అగ్ర నటుడైనా ఆయన బాధ్యత కలిగిన గృహస్థుడు. ప్రేమానురాగాలు పంచే ఆదర్శవంతుడైన భర్త. షూటింగ్ నుంచి వచ్చాక సాధారణ గృహస్థుగా మారిపోయే ఆయన అన్నపూర్ణతో ఎన్నో విషయాలు చర్చించేవారు. ఆమె చెప్పే విషయాలను శ్రద్ధగా ఆలకించేవారు. మేం ఒకరి అభిరుచుల్ని మరొకరం గౌరవించుకుంటాం. ఆత్మీయులుగా, స్నేహితులుగా కలిసిపోతాం అని ఒక సందర్భంలో అన్నపూర్ణ చెప్పారు. ఆమె కోసం, పిల్లల కోసం, వారితో ఆనందంగా గడపడం కోసం విధిగా ఏడాదికి ఒక నెల రోజులు పూర్తిగా కేటాయించేవారు అక్కినేని. ఆమె పేరిట అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి అక్కడ షూటింగ్‌లు చేసుకోవడానికి ఫ్లోర్‌లు నిర్మించడమే కాకుండా, డబ్బింగ్, రికార్డింగ్ థియేటర్లనూ నెలకొల్పారు. అదే పేరుతో బేనర్‌ను ఏర్పాటుచేసి ఎన్నో చిత్రాలు నిర్మించారు అక్కినేని.వృద్దాప్యం కారణంగా అన్నపూర్ణ ఆరోగ్యం దెబ్బతిన్నాక నాగేశ్వరరావు సినిమాలు తగ్గించుకున్నారు. అన్నపూర్ణతో



గడిపేందుకు ఎక్కువ కాలం వెచ్చించేవారు. ఆమెను చూసుకోవడం కోసం ఆయన ఐదేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్నారు. ఏదైనా కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చినా ఒకట్రెండు గంటల కంటే ఎక్కువ సేపు వెచ్చించేవారు కాదు. ఒకవేళ ఎప్పుడైనా కాస్తంత ఎక్కువ సేపు బయట గడపాల్సి వస్తే ఇంటికి వెళ్లేదాకా ఆయన మనసు మనసులో ఉండేది కాదు. అందుకే ఒకసారి ఎంతో అరుదైన అదృష్టాన్ని వారి అర్ధాంగిగా పొందగలిగాను. మానసికంగా ఎంతో ఎదగగలిగాను. ఆదర్శ గృహస్థు ధర్మాల గురించి ఆయన్నుంచే ఎవరైనా నేర్చుకోవచ్చంటాను. ఎన్ని సార్లయినా చెబుతాను నాకు స్నేహితుడు, గురువు, దైవం అన్నీ ఆయనే అని సగర్వంగా చెప్పారు అన్నపూర్ణ. ఆవిడ పోయిన రెండేళ్లకే ఆమెను వెతుక్కుంటూ తనూ వెళ్లిపోయారు నాగేశ్వరరావు.




# కమలహాసన్ థగ్‌లైఫ్...
# షూటింగ్ పార్ట్ పూర్తి

ఉలగనాయగన్ కమల్‌హాసన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం డైరెక్షన్‌లో వస్తోన్న థగ్ లైఫ్‌లో ఐశ్వర్యలక్ష్మి, త్రిష, ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కోలీవుడ్ స్టార్ యాక్టర్ శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నేటితో థగ్ లైఫ్ షూటింగ్ పూర్తయింది. అంతేకాదు ఈ మూవీ డిజిటల్ రైట్స్ రూ.149.7 కోట్లకు అమ్ముడుపోయాయి. ఈ మొత్తం కోలీవుడ్ సినీ చరిత్రలోనే అత్యధికం కావడం విశేషం. థగ్ లైఫ్ చిత్రాన్ని 2025 వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కమల్ హాసన్ క్రేజ్ ఎలా రేంజ్‌లో ఉందో తాజా వార్త మరోసారి చెప్పకనే చెబుతోంది. కొత్త ఆరంభ సమయం.. కొత్త థగ్ కు స్వాగతం పలికే సమయం.. అంటూ మేకర్స్ షేర్ చేసిన శింబు వీడియో ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. మణిరత్నం టీం ఇప్పటికే థగ్ లైఫ్ టీంతో డిజైన్ చేసిన వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ మూవీకి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కమల్ హాసన్-ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్-ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.